## మహిళా గ్రంథాలయ ప్రారంభోత్సవం





# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

బుధవారం | 21 | జూన్ | 2023 | పేజీలు : 8


# గ్రంథాలయాలు జ్ఞాన సంపదకు నిలయాలు



**యువత మంచి భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి**

**భావితరానికి సంకేతం పంపించేందుకే దశాబ్ది ఉత్సవాలు**

**రాష్ట్ర బీసీ సంక్షేమం,**

**పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

కరీంనగర్ బ్యూరో,జూన్20(మనం న్యూస్): యువతకు మంచి భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జిల్లా గ్రంథాలయంలో 75 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవన తాత్కాలిక షెడ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత విద్యారంగంలో విప్లవాత్మకమైన ప్రగతి సాధించామని మంత్రి తెలిపారు. గ్రంథాలయాలు జ్ఞాన సంపద ఒక నిలయాలని అన్నారు. గ్రంథాలయాల ద్వారా ఎందరో ఉన్నత ఉద్యోగాలు సాధించారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు, సౌకర్యాలతో యువత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొని మంచి ఉద్యోగాలు సాధించేందుకు కృషి చేస్తుందన్నారు. కుల మతాలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సీఎం కేసీఆర్ తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలను నిర్వహిస్తున్నారన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని ఆశీర్వదించారు సమైక్య పాలనలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు కేవలం లైబ్రరీలే ప్రధాన వనరులని ఇప్పుడున్నట్టు గూగుల్ అప్పుడు లేదన్నారు.సమైక్య పాలనలో దేవాలయాల లాంటి లైబ్రరీలు నిరాదరణకు గురయ్యాయని తెలిపారు. చదువుకునే స్తోమత లేని వారిని ప్రభుత్వమే చదివిస్తుందన్నారు.కరీంనగర్ జిల్లా గ్రంథాలయాన్ని తెలంగాణలోనే గొప్ప గ్రంథాలయంగా తీర్చిదిద్దుతామని అన్నారు.గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని నేటితరం ఉద్యోగాలు సాధించాలన్నారు. తెలంగాణ సంపన్న రాష్ట్రం అన్ని రంగాల్లో తెలంగాణ అగ్రస్థానంలో దూసుకు పోతుందన్నారు. హైదరాబాద్ తర్వాత ఏసి గ్రంథాలయం ఉంది కరీంనగర్ లోనే అని తెలిపారు. గ్రంథాలయంలో ప్రిపేర్ అయి ఐఏఎస్,ఐపిఎస్ లు కావాలన్నది సిఎం కెసిఆర్ ఆకాంక్ష అని అన్నారు.జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞానబండాగారాలని నిరుద్యోగ యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కరీంనగర్ జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షలలో రాణించేందుకు కల్పించడం జరిగిందన్నారు. కరీంనగర్ జిల్లా గ్రంథాలయంలోని రీడింగ్ రూమ్ లలో రాష్ట్రంలోనే తొలిసారి ఏసీలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ గ్రంథాలయం 24 గంటలు పని చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువత పోటీ పరీక్షల్లో రాణించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. పోటీ పరీక్షలకు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలన్నారు. కరీంనగర్ వారధి సొసైటీ ద్వారా గ్రంథాలయానికి పుస్తకాలు, ఫర్నిచర్, ఎయిర్ కండిషనర్ కొనుగోలు చేసి ఇవ్వడంతో పాటు విద్యార్థులకు భోజనం అందించడం జరుగుతుందన్నారు. వారధి సొసైటీ ద్వారా కరీంనగర్ జిల్లా గ్రంథాలయానికి29 లక్షల75 వేల829 విలువగల 4056 పుస్తకాలు, 12ఎయిర్ కండిషనర్లు, విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కొరకు1 లక్ష రూపాయలు అందించడం జరిగిందన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ గ్రంథాలయంలో కల్పిస్తున్న సౌకర్యాలు, వసతుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మున్సిపల్ డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణి హరిశంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి వేణి మధు, ఎక్స్ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఏ సరిత, కార్పొరేటర్లు బండారి వేణు, వాల రమణారావు, గందే మాధవి తోట రాములు ఎడ్ల అశోక్, బోనాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

---

## మన ఊరు, మన బడితో

# ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయి

### ఎమ్మెల్సీ కౌషిక్ రెడ్డి

జమ్మికుంట, జూన్ 20 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకే మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టారని, దీంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తూ డిజిటల్ విధానంలో విద్యాబోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందు ప్రభుత్వ బడి అంటే పేదవాడి బడి అనే నానుడి ఉండేదని కానీ నేటి పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతూ నాణ్యమైన విద్యను అందిస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ పట్టుకుందన్నారు. మన ఊరు మన బడి మన బస్తి మనబడి కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల సుందరీకరణ, మరత్తులు, మౌలిక సదుపాయాలు కోసం జమ్మికుంట మండలంలో 3 కోట్ల 70 లక్షలతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా




మిగతా 8లో..


## విద్యార్థుల్లో గుణాత్మక విద్యను పెంపొందించాలి

### కలెక్టర్ హేమంత్ సహదేవరావు

### ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు



# అభిప్రాయాలు చెబితే అరెస్టు చేస్తారా!

### పోలీసుల తీరుపై మండిపడ్డ బెన్వాల్ సంజయ్ కుమార్

### సుమన్ కు సింగరేణి పై అవగాహన లేదు

### బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎంవి. గుణ

మంచిర్యాల జూన్ 20 (మనం న్యూస్)కేకె 5 భూగర్భ గని విస్తరణ,శ్రావన్ పల్లి లో ఉపరితల గని ఏర్పాటు లో తలెత్తే పలు సమస్యల పై అభిప్రాయాలు చెప్పడానికి వెల్తే నిరంకుశంగా వ్యవహరించి పోలీసులు తనను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ లో పెట్టారని ఎమ్మెల్యే బాల్క సుమన్ పోలీసులతో కలిసి అప్రజాస్వా మికం గా వ్యవహరించారని తెలుగు దేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బెన్వాల్ సంజయ్ అన్నారు. పోలీసులు వ్యవహరించిన తీరు పట్ల ఆయన మండిపడ్డారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే తగిన మూల్యం చెల్లిస్తారని హెచ్చరించారు. మంగళవారం కళ్యాణీ ఖని 5 గని విస్తరణ , శ్రావన్ పల్లి లో ఉపరితల గని ఏర్పాటు కోసం సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ కోసం మందమర్రి పట్టణంలో సిఐఎస్ఎఫ్ బ్యారెక్స్ సమావేశాన్ని సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సింగరేణి అధికారులు, పర్యావరణ శాఖ అధికారులు, కార్మిక సంఘాల నాయకుల తోపాటు ముంపు ప్రాంతాల్లో నివసించే ప్రజలు హాజరయ్యారు. ఈ సమావేశంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం కోసం వెళ్ళిన టిడిపి నాయకుడు బి. సంజయ్ , జిల్లా నాయకులు వాసాల సంపత్‌లను అడ్డుకున్న పోలీసులు వారిని అక్రమంగా అరెస్ట్ చేసి కాసిపేట పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్క సుమన్ అభిప్రాయం మాత్రమే ప్రజా అభిప్రాయం అనుకుని తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇది కేవలం ఓపెన్ కాస్ట్ చేయడం కోసమే జరుగుతున్న నిర్బంధ ప్రజాభిప్రాయ సేకరణ అని మండిపడ్డారు. దీనికి స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ , టీబీజీకేఎస్ నాయకులు. కెసిఆర్ కు తొత్తుగా మారిన వామపక్ష పార్టీలు, జాతీయ సంఘాలు రానున్న రోజుల్లో సింగరేణి గుర్తింపు ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**బాల్క సుమన్ కు సింగరేణి పై అవగాహన లేదు**



స్థానికేతరుడైన ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కు సింగరేణి పై అవగాహన లేదని బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎంవి గుణ విమర్శించారు. కళ్యాణీ ఖని 5 గని విస్తరణ , శ్రావన్ పల్లి లో ఉపరితల గని ఏర్పాటు కోసం సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ పై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి వచ్చిన ఆయనను పోలీసులు అడ్డుకోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. సింగరేణి ప్రాంతాన్ని అభివృద్ధి కి వినియోగించే డి యం ఎఫ్ టి నిధులను రాష్ట్ర ఖజానాకు పంపాడని విమర్శించారు. మందమర్రి లో మూడు భూగర్భ గనులు తెచ్చి సింగరేణి లో 11,600 మందికి కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కేసిఆర్ ఇప్పటి వరకు ఒక్క కొత్త బొగ్గు గని కూడా ప్రారంభించలేదని విమర్శించారు. అంతే కాకుండా లాభాల్లో ఉన్న సింగరేణి నుంచి 20వేల కోట్ల అప్పులో నెట్టివేసి సింగరేణి చరిత్ర తిరగరాశారని విమర్శించారు. ఇప్పటి వరకు దుబ్బగూడ భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించలేదని అన్నారు. ఇప్పటికైనా కేకే 5 గనిని విస్తరించి శ్రావణ్ పల్లి ఉపరితల గని భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మన ఊరు, మన బడితో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయి



మొదటి పేజీ తరువాయి..

1002 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ఆరు లక్షల మంది విద్యార్థులకు ఆయా గురుకులాల్లో విద్యను అందిస్తుండడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల ల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి డిజిటల్ తరగతులను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యతోపాటు వైద్యానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం తగు ప్రాధాన్యతీస్తుందన్నారు. అందులో భాగంగానే హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని కమలాపూర్, హుజురాబాద్, జమ్మికుంటలో కోట్ల రూపాయలు వెచ్చించి కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దీంతో నియోజకవర్గ పరిధిలోని పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. అనంతరం ఆయా పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నూతన యూనిఫాం, నోట్ బుక్కులను పంపిణీ చేశారు. అనంతరం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి మారుతి నగర్ లో నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రైమరీ హెల్త్ సెంటర్లను ప్రారంభించారు. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనమల్ల విజయ జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ తక్కళ్ళపెల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి జమ్మికుంట జడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తాహసిల్దార్ బండి రాజేశ్వరి, కౌన్సిలర్లు, సర్పంచ్ లు ఎంపీటీసీ సభ్యులు అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓసి ప్రభావిత గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి

### ఏరియా జిఎం జీ.మోహన్ రెడ్డి: అడిషనల్ కలెక్టర్ రాహుల్ సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ



మందమర్రి జూన్ 20 (మనం న్యూస్) : మందమర్రి ఏరియా లో కేకే 5 గని విస్తరణకు శ్రీకారం చుట్టడం సంతోషకరమని, గని పై అనేక మంది పరోక్షంగా, ప్రత్యక్షంగా ఆధార పడి జీవిస్తున్నారని, గని ప్రభావిత గ్రామాల సమస్యల పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం కృషి చేస్తుందని ఏరియా జీఎం జి.మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఏరియాలోని కేకే5 భూగర్భ గని విస్తరణలో భాగంగా మంగళవారం స్థానిక సిఐఎస్ఎఫ్ యూనిట్ క్యాంప్ కార్యాలయంలో పర్యావరణ ప్రజా అభిప్రాయ సేకరణ కార్య క్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్,తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇంజనీర్ లక్ష్మన్ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గని ప్రభావిత ప్రాంత గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వారి అభిప్రాయాలను తెలియజేశారు. శంకర్ పల్లి, సారంగపల్లి గ్రామ సర్పంచ్ లు గ్రామస్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.గని ప్రభావిత గ్రామా లైన శంకర్ పల్లి,దుబ్బపల్లి,సండ్రోన్ పల్లి తదితర గ్రామాల లో రోడ్డు,నీటి సౌకర్యం తో పాటు, వీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వైద్య సౌకర్యం కూడా లేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో అనేక మంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సింగరేణి యాజమాన్యం సి ఎస్ ఆర్ ,డి ఎం ఎఫ్టి నిధులతో గ్రామాల లో మౌలిక వసతులు కల్పించాలని,నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా సంస్థ చేపట్టే ఉచిత శిక్షణలు ఇవ్వాలని,కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ప్రతి నెల మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం ఎరియన్ జీఎం మోహన్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామాల ప్రజలకు రావలసిన అన్ని సదుపాయాలను సంస్థ కల్పిస్తుందని, ఆర్ అండ్ ఆర్ నిధుల కేటాయింపు, యువతకు ఆర్మీ రిక్రూట్మెంట్ , పోలీస్ ఉచిత శిక్షణ తరగతులు,సింగరేణి సేవా సమితి ద్వారా మహిళలకు వివిధ విభాగాల్లో ఉచిత శిక్షణ, ప్రభావిత ప్రాంతాలకు రోడ్లు , మంచినీటి సౌకర్యం, ఆన్సులరీ యూనిట్స్ ద్వారా యువతకు చేయూతనిస్తూ అద్దె వాహనాల టెండర్స్ మొదలైన అంశాలలో ప్రభావిత ప్రాంత గ్రామాల్లో ప్రజలకు సింగరేణి సంస్థ ప్రాధాన్యత ఇస్తుందని,అన్నారు. గ్రామస్థులు తమ సమస్యలను మెమొరాండం రూపం లో అందిస్తే పై సమస్యలను సంస్థ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం .మానస, ఎస్ ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ,పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ అన్ని యూనియన్ల ప్రతినిధు లు, గ్రామ సర్పంచులు, ముంపు గ్రామాల ప్రజలు, సింగరేణి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కావలెను
'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్
మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
రాజన్న సిరిసిల్ల : వేములవాడ (ఆర్.సి), వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, రుద్రంగి, చందుర్తి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట.
జగిత్యాల : జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076
- Friends Digitals, KNR - 7989030554

# విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

## రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని,జూన్ 20 (మనం న్యూస్): విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.మంగళవారం గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంపిక్ డే రన్ ఎమ్మెల్యే చందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంత క్రీడాకారులకు ఎంతగానో అన్యాయం జరిగిందని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడలకు, క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది మెరుగైన క్రీడాకారులు ఉన్నారని,అలాగే స్థానిక యువత గొప్ప ఆలోచనలతో క్రీడల్లో ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. రామగుండం నియోజకవర్గం లోని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవ చేయడం ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ ప్రవీన్ కుమర్, వన్ టౌన్ సిఐ2 ప్రసాదరావు, కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, బాల రాజ్ కుమార్,జనగామ కవిత సరోజిని, కొమ్ము వేణుగోపాల్, ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు గౌస్ పాషా, నాయకులు జేవి రాజు, విజయలక్ష్మి, దొమ్మేటి వాసు, కళావతి, శారద, రాజయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొండకాయల మాల అలంకరణలో

# శ్రీదుర్గాభవానీ అమ్మవారు



కరీంనగర్, జూన్ 20 (మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని దొండకాయల మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, విశేష హారతులిచ్చారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొ న్నారు.

# చెల్పూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా విద్యా దినోత్సవం



హుజురాబాద్ రూరల్, జూన్ 20(మనం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని హుజురాబాద్ మండలం చెల్పూర్ జెడ్పిహెచ్ఎస్ చెల్పూర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, హుజురాబాద్ఎంపిపి ఇరుమల రాణి సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థుల చేత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.తదనంతరం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుల చేత జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. అనంతరంఎంపిపి చేతులమీదుగా విద్యార్థులకు యూనిఫాం మరియు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల భాగంగా నిర్వహించిన వ్యాసరచన , చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలలో మొదటి, రెండవ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు మరియు గత సంవత్సరం ఆరు నుండి పదవ తరగతి వరకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పుల్ల రజిత మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళా గ్రంథాలయ ప్రారంభోత్సవం



కరీంనగర్,జూన్ 20 (మనం న్యూస్) : నగరంలోని 37వ డివిజన్ లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోడిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ తో కలిసి మహిళాగ్రంథాలయాన్ని మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ , అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ , బండారి వేణు , తోట రాములు , ఎడ్ల అశోక్ , భూమా గౌడ్ , గుగిళ్ళ జయశ్రీ, డివిజన్‌మహిళలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృధా

## ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం



ఇల్లంతకుంట జూన్ 20 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో అంగులు ఆర్భాటాలతో ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని బిజె పి మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను పక్కనపెట్టి అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తుందన్నారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్న కెసిఆర్ దళిత ముఖ్యమంత్రి ఎక్కడ అని ప్రశ్నించారు. దళితులకు మూడు ఎకరాల భూమి , దళిత బంధు ఎన్ని కుటుంబాలకు అందజేశారో చేప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ గ్రామ పంచాయతీల అభివృద్ధికి పాటుపడితే ఓర్వలేని కెసిఆర్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కార్ బిజెపి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని రెట్టింపు దిశతో అభివృద్ధి లో నడిపించే సత్తా బిజెపి ప్రభుత్వానికున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్,బిజెపి రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, మండల అధికార ప్రతినిధి పున్ని రాజు, యువమోర్చా మండల అధ్యక్షుడు పున్ని సంపత్, ఓబిసి మోర్చ మండల అధ్యక్షుడు సోదరుల కిషన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లారం ప్రసన్న, ఓబీసీ జిల్లా కోశాధికారి చెప్యాల గంగాధర్,దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మామిడి శేఖర్, మండల ఉపాధ్యక్షుడు కట్కూరి తిరుపతి, ఎలక వర్ధన్, నాయకులు వజ్జపల్లి శ్రీకాంత్, అంతటి వేణు, గడ్డం చింటూ లు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి



శంకరపట్నం,జూన్20( మనం న్యూస్): శంకరపట్నం మండలం కేశవపట్నం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి జిల్లా ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, కలెక్టర్ ఆర్ వి కర్ణన్, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక రథసారథి రసమయి బాలకిషన్ చేతుల మీదుగా మంగళవారం కరీంనగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ తన కష్టానికి ఫలితంగా అందరి ప్రోత్సాహంతో ఈ అవార్డు రావడం తనకు సంతోషాన్నిచ్చిందని తెలిపారు.



# అస్తవ్యస్తంగా రోడ్డు నిర్మాణ పనులు

## డిసిసి అధ్యక్షులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్

గోదావరిఖని, జూన్ 20 (మనం న్యూస్): రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ పెదపల్లి జిల్లాఅధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆరోపించారు.మంగళవారం 42 వ డివిజన్‌లోమక్కాన్ సింగ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలల కాలంగా రోడ్డు నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా, నిర్లక్ష్యంగా కొనసాగుతున్నాయని, రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ కంకర, చూర, ఇసుక కుప్పలతో అలాగే రోడ్డు నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రోడ్లపై చెత్త చెదారంతో అపరిశుభ్రత వాతావరణం నెలకొన్నదని, ప్రజలు ఇబ్బందులతో పాటు అనారోగ్యానికి గురవుతున్నారని, రోడ్డు నిర్మాణ పనులు సక్రమంగా,త్వరితగతిగా నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ కి వీడియో మాధ్యమ రూపంలో ఆయన తెలిపారు.వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ రోడ్డు నిర్మాణ పనులను అలాగే చెత్తాచెదారంతో నిండుకున్న పారిశుద్ధ పనులను వెంటనే చేపడతామని,ప్రజలకు మెరుగైన సౌకర్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చినట్లు మక్కాన్సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా,గాదం విజయా,రాజిరెడ్డి, చుక్కల శ్రీనివాస్, విజయ్, గణేష్,శ్రీకాంత్,కార్తీక్,స్వామి, శంకరయ్య ,ఆడెపు సంపత్, కనుకుంట్ల వెంకటస్వామి, సులువ తిరుపతి, పిల్లి వెంకటేష్, పిల్లి శ్రీను, రమేష్ ,పందిళ్ళ పద్మ, పిల్లి సరోజన, సులువ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఎంపీపీ



ఇల్లందకుంట ,జూన్20( మనం న్యూస్): మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందిన తండ్రి కొడుకులైన గారంపెల్లి లక్ష్మయ్య, మహేందర్ ల కుటుంబాన్ని ఎంపిపి సరిగొమ్ముల పావని-వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేలరూపాయల ఆర్థిక సహాయం లక్ష్మయ్య భార్య లక్ష్మికి అందజేశారు.ఈ సందర్భంగాఎంపిపి ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి లభించే ఆర్థిక సాయం అందేటట్లు చూస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

## తాడికల్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో

# ఘనంగా విద్యా దినోత్సవం



శంకరపట్నం, జూన్20( మనం న్యూస్): తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలోని జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు వి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు కలిసి వాడ వాడల తిరుగుతూ విద్యపై ప్రజలు విద్యార్థులకు మరింత శ్రద్ధ చూపేలా గ్రామంలో నినాదాలతో ఊరేగింపుగా తిరిగారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ముమ్ముందు విద్యారంగం తో పాటు క్రీడలు సంస్కృత కార్యక్రమంలో మరింత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు.2015 సంవత్సరం నుండి 2023 వరకు పాఠశాలలో వివిధ రంగాల్లో ప్రతి కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసర సుజాత సంపత్, ఎంపీటీసీ బుద్ధార్తి వరలక్ష్మి సంపత్.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కొరిమి సారంగాపాణి, మాజీ సర్పంచ్ దొంగల రాములు, పిఎస్ విద్యా కమిటీ చైర్మన్ డి సతీష్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ సభ్యులు విద్యార్థులు గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం

## జగిత్యాలలో బీజేపీ జండా ఎగురవేస్తాం

## బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డా.భోగ.శ్రావణి



జగిత్యాల జూన్ 20 (మనం న్యూస్): రానున్న కాలంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం బీజేపీ జెండా ఎగరవేయడంఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ.శ్రావణి అన్నారు.మంగళవారం జగిత్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బండపెల్లి మల్లీశ్వరి అధ్వర్యంలో మహిళలు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ.శ్రావణి ఆధ్వర్యంలో భారతీయ జనత పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతూ కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ నుండి బిజెపికి లోకి పెద్ద ఎత్తున కొనసాగుతాయని రానున్న కాలంలో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరవేయడంఖాయమన్నారు.మహిళలకు గౌరవం ఇచ్చే పార్టీ బిజెపి మాత్రమే రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని పేర్కొన్నారు. బిజెపిలో చేరిన వారిలో బండపల్లి మల్లేశ్వరి, బండపల్లి లక్ష్మి, గట్టిపెల్లి.పద్మ, గౌతమి, అనుశ్రీ, మల్లేశ్వరి,మంజుల, అమ్మాయి, బొల్లారం.రజిత, బొల్లారం. రాజనర్సు, బొల్లారం.గంగజల, వేల్పుల.లక్ష్మి,బొల్లారం.ప్రియా, జుట్టు.వాణిశ్రీ, మునుగురి. అశ్విని, రాజేష్,అభిషేక్,రఘు మరియు తదితరులు పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరభత్తిని.అనిల్ కుమార్, పట్టణ జనరల్ సెక్రెటరీ సిరికొండ.రాజన్న, ఆఫ్గక ఉపాధ్యక్షులు మెరుగు.ఉమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు నక్క.జీవన్,ఎక్కలదేవి.మల్లేశం మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాబోధనలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మోడల్‌స్కూల్

## మోడల్‌స్కూల్ లో తెలంగాణ విద్యాదినోత్సవం

## విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ





వీణవంక-జూన్20 (మనం న్యూస్): ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మోడల్ స్కూల్‌లో విద్యా ర్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని, ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఉచిత దుస్తులు (యూనిఫాం) తో పాటు పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించి విద్యార్థుల భవిష్యత్‌కు ప్రభుత్వం ఎంతో తోడ్పాటునందిస్తుందని,తెలంగాణ విద్యాశాఖ దశాబ్దకాలంలో సాధించిన విజయాలు ఎనలేనివని పాఠశాల ప్రిన్సిపాల్ డా॥ ఎ. వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఘన్ముక్ల మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ జాతీయ జెండా ఎగురవేసి విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ విద్యాసంస్థల గొప్పతనాన్ని తెలియజేస్తూ జై తెలంగాణ నినాదాలతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తరువాత తెలంగాణ వైభవాన్ని తెలియజేసే సాంస్కృతికకార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించారు. వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.ఈకార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రాజు, సభ్యులు సదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సుందిళ్ళ గ్రామంలో స్వచ్ఛత పఖ్వాడ



గోదావరిఖని, జూన్ 20 (మనం న్యూస్): సుందిళ్ళ గ్రామంలో స్వచ్ఛత పఖ్వాడ కార్యక్రమాన్ని ఆర్ జీవన్ జీఎం చింతల శ్రీనివాస్ నిర్వహించారు.ఇందులో భాగంగా మంగళవారం సుందిళ్ళ గ్రామంలో జూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని జీఎం చేతుల మీదుగా నిర్వహించారు.ఈ సంధర్భంగా జిఎం మాట్లాడుతూ స్వచ్ఛమైన భారత దేశం నిర్మాణంలో స్వచ్ఛతా పక్షోత్సవాలు ముఖ్య భూమికను పోషిస్తునదని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఆరోగ్యం కూడా భాగుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు విధిగా తమ గృహాలను ఏవిధంగా అయితే శుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు గుడ్డ సంచులు వాడాలని, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించాలని సూచించారు.ప్లాస్టిక్ సంచుల వలన మానవులకే కాకుండా ఇతర ప్రాణులకు కూడా ప్రమాదం జరుగుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించి తమ వంతు కృషి చేయాలని కోరారు. నిత్యవసర వస్తువుల కొనుగోలుకు తమ వెంట జ్యూట్ బ్యాగ్ లను తీసుకొనివెళ్లాలని దీని ద్వారా ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం తగ్గుతుందని వివరించారు.ఈ సంధర్భంగా సుందిళ్ళ గ్రామం లోని మహిళలకు,విధ్యార్థులకు జనపనార( జూట్) బ్యాగుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సుందిళ్ళ గ్రామ సర్పంచ్ దాసరి లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మెన్ దాసరి రాయలింగు, టిబిజికెయస్ ఆర్జీ- 1 ఉపాధ్యాక్షులు గంఢ్ర దామోదర్ రావు, సిఎంఓఐ ప్రసిడెంట్ పోనోగోటి శ్రీనివాస్, ఎస్ఓటు జీఎం రామ్ మోహన్, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, అధికారులు రామ్ మూర్తి, రామ కృష్ణ, ప్రభాకర్, మధన్ మోహన్,సాంబ శివరావు,రాజేష్, వీరా రెడ్డి, సీనియర్ పిఓ బంగారు సారంగపాణి, నరేన్ చక్రవర్తి, స్కూల్ హెడ్ మాస్టర్ సుజాత , సునీత ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీసీ బందు పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

వీణవంక-జూన్ 20(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ బందు అనే కొత్తపథకాన్ని తీసుకొచ్చి ప్రజలను మభ్యపెట్టడమే తప్పా పేదవారికి ఒరిగిందేమిలేదని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొంగోని సదానందం గౌడ్ మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ బందు దరఖాస్తుకు చివరి తేది జూన్ 20 అని చెప్పడం వలన ప్రజలు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేయడానికి తహసీల్దార్ కార్యాలయాలో కులం,ఆధాయం ధృవీకరణపత్రాల కొరకు లంచాలు ఇచ్చి తీసుకునే పరిస్థితి దాపురించిందని ఆయన అన్నారు. ప్రభుత్వం బీసీ బందు దరఖాస్తు చేసుకునేందుకు తక్కువ సమయం కేటాయించడం వల్ల అనేక మంది దరఖాస్తులు చేసుకోలేదని, ప్రభుత్వం దరఖాస్తుల గడుపు పెంచాలనిపేర్కొన్నారు. తెలంగాణలో కొంతమంది భూస్వాములకు ఉన్న వందల ఎకరాల భూములకు లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతుబందు సహాయం చేస్తుందని వారిని ఆధాయ ధృవీకరణపత్రాన్ని అడగడంలేదని, అలాగే దళితబంధు పథకం మంజూరు సమయంలో పది లక్షల రూపాయలు ఇచ్చినప్పుడు కూడా ఆదాయం గూర్చి ఎలాంటి నిబంధనలు పెట్టలేదని, కానీ బీసీలకు ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఎలాంటి ఆదాయం ధృవీకరణ పత్రాలు లేకుండా బీసీ బందు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కేజిబివి పాఠశాలలో విద్యాదినోత్సవం



వీణవంక-జూన్20(మనం న్యూస్): మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ విద్యాదినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాల నుండి స్థానిక బస్టాండ్ వరకు పాఠశాల విద్యార్థినీలు ,ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎలిగేటి లావణ్య జాతీయ పతాక ఆవిష్కరణ చేసి విద్యార్థినీలకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. 2022-23 విద్యాసంవత్సరానికి గాను ఆర్.చందన తో పాటు మరికొంతమంది పూర్వ విద్యార్థినీలను ఘనంగా సన్మానించారు. తదుపరి పాఠశాల విద్యార్థినీలు చేసిన పలుసాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీల బృందం ,పూర్వ విద్యార్థినీల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా దినోత్సవం



ఇల్లందకుంట, జూన్ 20 (మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలో శ్రీరాములపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా పాఠశాలలను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తోన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఒకొక్క విద్యార్థి పై 1లక్ష ఇరువై వేల రూపాయలు ప్రతి ఏటా ఖర్చు చేస్తోన్నట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ స్కూల్ లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయన్నారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు 20 లక్షల స్కాలర్ షిప్‌లను అందిస్తోన్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు.

## గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుంకె



రామడుగు, జూన్ 20 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా రామడుగు మండల కేంద్రంలో గ్రంథాలయ సంస్థ నూతన భవనాన్ని, వెలిచాల గ్రామంలో పబ్లిక్ రీడింగ్ రూమ్‌ను చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యధిక గురుకుల విద్యాలయాలు కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా అమలవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాల కోసం మన ఊరు మనబడి ద్వారా అనేక వసతులను కల్పిస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు సింగిల్ విండో చైర్మన్ , రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వర రావు, ఎంపీపీ కలిగేటి కవితా లక్ష్మణ్, జెడ్పీటీసీ మారుకొండ లక్ష్మి కిష్టారెడ్డి, మార్కెట్ చైర్మన్ మామిడి తిరుపతి, సర్పంచ్ పంజాల ప్రమీల జగన్మోహన్ గౌడ్, వైస్ ఎంపీపీ పురేళ్ల గోపాల్ గౌడ్ ,నాయకులు గంటల వెంకట్రెడ్డి, జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచి ఒంటెల రమణ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అత్యాచార యత్నం చేసిన నిందితునిపై చర్యలు చేపట్టాలని.. తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన



కొమురంభీం ఆసిఫాబాద్, జూన్ 20 (మనం న్యూస్): జిల్లాలోని చింతలమనేపల్లి మండలం డబ్బా గ్రామంలో ఆదివాసి తెగకు చెందిన వివాహితపై అత్యాచారయత్నం చేయడంతో పాటు కులం పేరుతో దూషించిన సర్పంచ్ కుమారుడు మహమ్మద్ రషీద్‌పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కోట్నక విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ చహత్ బాజ్‌పాయ్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ అత్యాచార యత్నం చేయడంతో పాటు కులం పేరిట దూషించిన రషీద్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్య చేపట్టలేదన్నారు. ఆదివాసులను చులకన భావంతో చూస్తే ఊరుకునేది లేదని, వెంటనే అతనిపై అత్యాచార యత్నంతో పాటు అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తుడుందెబ్బ ఆధ్వర్యం లో జిల్లా వ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షులు వెడ్మ భగవంథ్ రావు, నాయకులు కమలాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లీంల ఇళ్లను కూల్చిన
# బిఆర్ఎస్ గూండాలను అరెస్టు చేయాలి

- దీనికి బాధ్యునిగా మంత్రి గంగులను భర్తరఫ్ చేయాలి

- బాధితులకు న్యాయం చేసిన తర్వాతే తీగల వంతెన ప్రారంభించాలి

: బిఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్

కరీంనగర్, జూన్ 20 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా రేకుర్తి గ్రామంలోని నిరుపేద ముస్లీం ఇండ్లను కూల్చివేసిన బిఆర్ఎస్ పార్టీ గూండాలను తక్షణమే అరెస్టు చేయాలని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇండ్లు కూల్చివేసిన ఘటనలో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆద్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు ముస్లిం ల కుటుంబాలతో కలిసి మంగళవారం రిలే నిరాహర దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెల రోజులుగా ఈ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించినప్పటికీ, ఇక్కడి అదికారులు మాత్రం దానికి బాధ్యులైన మంత్రి గంగుల అనుచరులను అరెస్టు చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. డిల్లీ లో దోస్తీ తెలంగాణ లో కుస్తీ అంటున్న బిఆర్ఎస్ బిజెపి లు రెండు ముస్లింల కు అన్యాయం చేశాయన్నారు. నిరుపేద ముస్లింల ఇండ్లు కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకుని, వారికి న్యాయం చేసిన అనంతరమే మంత్రి కెటిఆర్ తీగల వంతెనను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కెటిఆర్ ను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జి మేకల రవీందర్, జోనల్ మహిళా కన్వీనర్ జన్ను స్వరూప ,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్, జిల్లా సంఘటన మంత్రి ఉశ్లేందుల మహేష్, చొప్పదండి నియాజకవర్గ ఇంచార్జి కొంకటి శేఖర్, మానకొండూర్ ఇంచార్జి కుమ్మరి సంపత్ ,హుజురాబాద్




ఇంచార్జి మారేపెల్లి ఎగొల్ల వెంకన్నా గౌడ్ ,మొగిలయ్య, దొడ్డే శ్రీనివాస్ ,జిల్లా కోశాధికారి కాంపెల్లి రాజు, జిల్లా కమిటీ సభ్యులు మాంకాళి తిరుపతి ,కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షులు గాలి అనిల్ ,చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు నల్లాల రాజేందర్ ,పట్టణ అధ్యక్షులు అస్తపురం మధు, చొప్పదండి మహిళా కన్వీనర్ అనూష ,అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు ,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఎఫ్ఎల్ఎన్‌టిఎల్ఎన్ మేళా ప్రారంభం

కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 20 (మనం న్యూస్): ఆసిఫాబాద్ జిల్లా ఆదివాసి భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎఫ్ఎల్ఎన్‌టిఎల్ఎన్ మేళా ను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవా లక్ష్మి, అడిషనల్ కలెక్టర్ చాహత్ వాజ్‌పాయ్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 150 మంది ఉపాధ్యాయులు తయారు చేసి ప్రదర్శనకు ఉంచి టిఎల్ఎంలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు అరికెల నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్, జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్, సెక్టోరల్ అధికారి శ్రీనివాస్ యాదవ్, విద్యాశాఖ కో-ఆర్డినేటర్లు ఉప్పులేటి శ్రీనివాస్, సుభాష్, భరత్, స్వర్ణ, సత్తయ్య ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలి

## రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అశోక్

జమ్మికుంట, జూన్ 20 (మనం న్యూస్): జమ్మికుంట మండల పరిధిలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించి, ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలందరికీ తక్షణమే కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజాసంఘాలు పోరాట వేదిక ఆధ్వర్యంలో జమ్మికుంట మండల తశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.అనంతరం పెద్ద ఎత్తున ఇండ్ల స్థలాల వ్యక్తిగత దరఖాస్తులు తహసీల్దార్ కు అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు అవుతున్న పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం, పేద ప్రజల పట్ల పాలకుల చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమవుతుందని అన్నారు. ఉండడానికి ఇల్లు లేక, చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇళ్ళలో ఉంటూ అనేక అవమానాలు భరిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కల్పించాలనే భారత రాజ్యాంగ స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయాలేదని అన్నారు. ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సొంత ఇంటి స్థలం ఉన్నవాళ్ళకు ఇండ్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షలు ఆర్థిక సాయం చేస్తామని గృహలక్ష్మి పథకాన్ని ప్రకటించారు. రూ.5 లక్షలకు పెంచి అర్హులైన పేదలందరికీ వర్తింప చేయాలని అన్నారు. ఇంటి స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి నిర్మాణం వ్యయం ఇవ్వాలని అన్నారు.రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దలు, ఇతర కార్పొరేటు, రియల్ ఎస్టేట్ సంస్థలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేసేందుకుప్రభుత్వం పూనుకుం




టున్నదని అన్నారు. ప్రభుత్వ జీవోల్లో ఉన్న అస్పష్ట నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. గుడెసెలు వేసుకున్న పేదలను తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి, అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూముల్లో పక్కా ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలి,లేనిచో మేమే మండల పరిధిలోని ప్రభుత్వ భూమిలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్రూం సాధనకై గుడిసెలు వేసుకొని భూమి స్వాధీనం చేసుకుంటామని తెలియ చేశారు. సమస్య పరిష్కరించని పక్షంలో జులై 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు.అప్పటికి ప్రభుత్వము నుండి సానుకూల నిర్ణయం రాకపోతే ప్రభుత్వ స్థలాల్లో భూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాములు గేర రాజకుమారి బండ సురేష్ జక్కుల రమేష్ యాదవ్ దండిగారి సతీష్ బిజిగిరి శ్రీకాంత్ కన్నం సదానందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో గుణాత్మక విద్యను పెంపొందించాలి

### కలెక్టర్ హేమంత్ సహదేవరావు

### ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 20 ( మనం న్యూస్)ః విద్యార్థుల్లో గుణాత్మక విద్యను పెంపొందింప చేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆదివాసి భవన్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన నిర్వహించిన విద్యా దినోత్సవ వేడుకలకు అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పేయి, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులు ఎంతో ఉన్నతమైన స్థానంలో ఉన్నారని అన్నారు అత్యున్నత సమాజాన్ని సిద్ధం చేయడంలో ముందు ఉండాలన్నారు. జిల్లాలో వెనుకబడిన ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నప్పుడు ఉపాధ్యాయునికి ఎంతగానో సంతోషం కలుగుతుందని తెలిపారు. జెడ్పి చైర్ పర్సన్ కోవలక్ష్మి మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. గురుకులాల ఏర్పాటుతో రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే విద్యారంగం ఎంతగానో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ సమాజంలో మార్పులు విద్యావ్యవస్థ తోనే సాధ్యమవుతాయని అన్నారు. దాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చిందని పలు ఉదాహరణలు ఇచ్చారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. విద్యార్థులను శారీరకంగా మానసికంగా అభివృద్ధి పరచడం ఉపాధ్యాయులతో సాధ్యమవుతుందని తెలిపారు. జాతీయస్థాయిలో ఉత్తమం ఉపాధ్యాయ అవార్డు జిల్లాలో పనిచేస్తున్న వ్యక్తికి రావడం సంతోషంగా ఉందని ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ కృషితో జిల్లాలో 9, 10 తరగతిల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి జిల్లాలో 9వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మన ఊరు మనబడి ద్వారా మూడు దశలో 251 పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 72,000 మందికి ఉచిత నోట్ బుక్స్ అందజేయనున్నట్లు వివరించారు. తొలిమెట్టు కార్యక్రమాల ద్వారా ప్రాథమిక స్థాయిలో విద్యార్థి స్థాయిని గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రాథమిక స్థాయిలో డిజిటల్ బోధన కోసం 575 పాఠశాలలకు గాను 586 ట్యాబులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు నాగేశ్వరరావు సంతోష్ ఎంపీపీ మల్లికార్జున్ సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రబ్బాని, బీసీ సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సజీవన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారిని మణెమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ ఆర్సిఓ స్వరూప రాణి, గిరిజన సంక్షేమ శాఖ ఆర్సిఓ గంగాధర్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అబూ తాలిబ్, జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ః ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలుః**

విద్యా దినోత్సవం సందర్భంగా ఆదివాసి భవన్ లో నిర్వహించిన వేడుకల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చారిగాం పాఠశాల విద్యార్థులు దీపాలతో చేసిన నృత్యం కేజీబీవి పాఠశాల విద్యార్థులు చేసిన జానపద నృత్యం అందరినీ ఆకట్టుకున్నాయి. వారిరువురికి జెడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు 1000 రూపాయలు చొప్పున నగదు బహుమతి అందజేశారు. విద్యా శాఖలో ఉత్తములకు ముఖ్య అతిథులు సన్మానం చేశారు. జాతీయ స్థాయి అవార్డు గ్రహీత రంగయ్యతో పాటు రాష్ట్రస్థాయిలో ఉత్తములుగా ఎంపికైన ఉదయబాబు, మధుకర్, వెంకటేశ్వర్, రమేష్, లక్ష్మీనారాయణలను సన్మానించారు. విద్యా ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రతి జిల్లాకు ముఖ్యులకు పంపించిన బహుమతిని ఉపాధ్యాయులు వారికి అందజేశారు. బహుమతిని అందుకున్న వారిలో జిల్లా జడ్పీ చైర్పర్సన్ కోవలక్ష్మి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పేయి, జిల్లా విద్యాధికారి అశోక్ లు ఉన్నారు. జిల్లాలోని 575 పాఠశాలలకు మంజూరైన 586 ట్యాబులను కూడా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.

## ఘనంగా విద్యా దినోత్సవం



కొమురంభీం ఆసిఫాబాద్, జూన్ 20 (మనం న్యూస్)ః కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ఘనంగా విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇంటర్మీడియేట్ విద్యా శాఖ అధ్వర్యంలో విద్యా దినోత్సవ కార్యక్రమం అన్ని కళాశాలల్లో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాటల పోటీ, వ్యాస రచన పోటీ, వక్తృత్వ పోటీ, రంగోళీ, పెయింటింగ్, ఆటల పోటీ తదితర అంశాల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేసినట్లు తెలిపారు. పలు కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో పరీక్షల టాపర్లను ఘనంగా సన్మానించినట్లు, ప్రభుత్వ కళాశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో ఉందని, ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఎంసెట్, ఐఐటీ తదితర పరీక్షల్లో రాణిస్తూ అత్యున్నత ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు. మంచి ఫలితాలు సాధించిన అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు.

## అణగారిన వర్గాల రాజ్యమే ధర్మసమాజ్ పార్టీ ధ్యేయం

### డిఎస్పీ ప్రచార కమిటీ సభ్యులు రమేష్



చిగురుమామిడి, జూన్ 20 (మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్రంలో అణగారిన వర్గాల రాజ్య స్థాపన కోసమే డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భవించిందని కరీంనగర్ జిల్లా ధర్మసమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు తాళ్ల నరేష్ తెలిపారు. చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో గడపగడపకు ధర్మసమాజ్ పార్టీ పరిచయ కార్యక్రమ కరపత్రాలను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. తెలంగాణ ప్రాంతంలో ఎంతో కాలంగా ఎన్నో రూపాల్లో ఎన్నో పోరాటాలు జరిగాయని, ఆ ఉద్యమాలన్నీ అగ్రకులాల నాయకత్వం లోనే జరిగాయన్నారు. ఈ నేపథ్యంలోనే 10 శాతం లేని అగ్రకులాల చేతిలోనే రాజ్యాధికారం సంపద చెక్కుచెదరకుండా ఉందన్నారు. 90 శాతమున్న బిసి, ఎస్సీ, ఎస్టీ ప్రజల్ని మాత్రం రాజ్యాధికారం వైపు పోకుండా పక్క ప్లాన్ తో అణిచివేస్తూ పేదరికంలోకి నెట్టారని విమర్శించారు. రాష్ట్రంలోని అణగారిన వర్గాల ప్రజలే స్వసక్తితో స్వధర్మంతో భారత రాజ్యాంగ ఆయుధాలతో మన రాజ్యం కోసం యుద్ధం చేయాలని, పూలే అంబేడ్కర్ మార్గంలో నడుస్తూ కాన్షిరామ్ యుద్ధ రీతి తో తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాన్ని నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొంకట హరీష్, మాతంగి అనిల్, కత్తుల ప్రవీణ్ యాదవ్, తాళ్ల మురళి, కొంకట శ్రీనివాస్, కొంకట మల్లయ్య, తల్లా సదానందం, దప్పు సది, చిన్నా, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ర్యాలీ



ఇల్లంతకుంట, జూన్ 20 ( మనం న్యూస్ )ః తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన విద్యా దినోత్సవం సందర్భంగా మండలంలోని అనంతగిరి గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అలుగునూర్ పాఠశాలలో ఘనంగా విద్యాదినోత్సవం



తిమ్మాపూర్, జూన్ 20 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులోని ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొ రేటర్ సల్ల శారదా రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రంథాలయం, ఎఫ్ఎల్ఎన్ పోస్టర్లను కార్పొరేటర్ ప్రారంభించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చెన్నమ నేని వాణి, ఉపాధ్యా యులు, ఎస్ఎంసి చైర్మన్, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా దినోత్సవం

కొత్తపల్లి, జూన్ 20 (మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి పట్టణం లో విద్యా దినోత్సవం, మన బస్తి, మనబడి కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఏడున్నర గంటలకు మొదట జిల్లా పరిషత్ హై స్కూల్ బాల బాలికలు యుపిఎస్ స్కూల్ పిల్లలతో కలిసి స్థానిక హై స్కూల్ నుండి బస్టాండ్ సంఘం చౌరస్తా మార్కెట్ రోడ్ వద్ద నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్లో మానవహారంగా ఏర్పడి తెలంగాణ ప్రగతి గురించి తెలంగాణ అభివృద్ధి గురించి నినాదాలు చేశారు. అనంతరం చైర్మన్ జిల్లా పరిషత్ హై స్కూల్లో జాతీయ జెండా ఎగురవేసి అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని పిల్లలకు, ఉచిత బట్టలు పుస్తకాలు నోట్ బుక్కులు పంపిణీ చేశారు. తదుపరి మనబస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా స్థానిక అప్పర్ ప్రైమరీ స్కూల్లో 10 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన రెనోవేషన్ పూర్తయిన సందర్భంగా రుద్ర రాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు స్కూల్ ప్రధానోపాధ్యాయులు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ , ఏఈ అసిఫ్ , కౌన్సిలర్లు వాసల రమేష్, గుణాల విజయ, ఎస్కె నజియా, చింతల



సత్యనారాయణ రెడ్డి, వేముల కవిత, ఎం.డి ఫక్రుద్దీన్, శెట్టిపల్లి ప్రభాకర్,, కట్ల మమత, నాయకులు ఎస్ కె బాబా, గున్నాల రమేష్, కట్ల సుధాకర్, స్వర్గం నర్సయ్య, రుద్ర రాధ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు జలజారాణి, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాస్ రేఖ, భోగ సుదర్శన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు



హుజురాబాద్ రూరల్, జూన్ 20 (మనం న్యూస్)ఃతెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవ వేడుకలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఇంది రాదేవి అధ్యక్షతన కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, రంగోళీ,గానం, నృత్యం, వివిధ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.లక్ష్మీనరసింహ మూర్తి, కళాశాల సాంస్క తిక సమన్వయకర్త ఎస్.మధు, పూర్వ ప్రిన్సిపాల్ గౌడిశాల పరమేశ్, అకడమిక్ కోఆర్డినేటర్ డా.జి.శ్రీనివాస్,జాతీయ సేవా పథకం సమన్వయకర్త పి.హరిప్రసాద్, ఉపన్యాసకులు ,ఉదయశ్రీ, డా.చారి, సమ్మయ్య, శ్యామలాదేవి,,రాజకుమార్, ,రమేష్ ,స్వరూప ,డా.స్వప్న బోధనేతర సిబ్బంది పాష,రాజకుమార్, రమేశ్ ,శ్రీలత, స్పందన ,అకిన్ , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్కార్ బడి.. సరికొత్త ఒరవడి.. సిడిని ఆవిష్కరించిన కెటిఆర్



రాజన్న సిరిసిల్ల, జూన్ 20 (మనం న్యూస్)ః సర్కారు బడి సరికొత్త ఒరవడి అనే పేరిట రూపొందించిన పాటల సిడిని రాష్ట్ర మంత్రి తారక రామారావు మంగళవారం సిరిసిల్ల పట్టణం పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ఆవిష్కరించారు. జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారథి సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తెలంగాణ విద్యా దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం పర్యవేక్షణలో ఈ పాటల సీడీని రూపొందించారు. ఇందులోని పాటలను గడ్డం శ్రీనివాస్ రచించగా కోడిమోజు లక్ష్మీనారాయణ, గడ్డం శ్రీనివాసులు ఆలపించారు. కాయ్తొజు ప్రవీణ్ సంగీతం సమకూర్చారు.

## కెసిఆర్ సర్కార్ ప్రభుత్వ బడులకు పెద్దపీట

**చెన్నూరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బాల్క సుమన్**

**పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన విప్**



మందమర్రి జూన్ 20 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ సర్కార్ ప్రభుత్వ బడులకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయిస్తుందని చెన్నూరు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మన ఊరు – మన బడి పథకంలో భాగంగా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో 21.52 లక్షలతో అభివృద్ధి చేసిన దీపక్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం బాల్క సుమన్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యుతో పాటు పౌష్టికాహారం పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులను ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పై చదువుల్లో ప్రాధాన్యత ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తారని ఆయన పేర్కొన్నారు జిల్లాలో సుమారు 248 పాఠశాలలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా మరమ్మత్తులు ఆధునిక సదుపాయాలు నూతన గదుల నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 39 పాఠశాలలో మరమ్మత్తులు పూర్తి చేసుకున్నయని ప్రతి పాఠశాలను సుందరికరంగా తీర్చిదిద్దరమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు దుస్తులు పాఠ్యపుస్తకాలు అందజేశారు. పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్ర మంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు బిఆర్ఎస్ స్థానిక నాయకులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లిలో ఘనంగా విద్యా దినోత్సవం

చిగురుమామిడి, జూన్ 20 (మనం న్యూస్)ః తెలంగాణ దశాబ్ది వేడుకల సందర్భంగా బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కానుగంటి భూమరెడ్డి, ఉప సర్పంచ్ పెండ్యాల శారద , పాఠశాల అభివృద్ధికి పాటుపడే దాతలు పెండ్యాల సదానందం , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చట్ల సమ్మయ్య, దాతలు కొంకటి మౌనిక, కొంకటి శ్రీకాంత్ , ప్రవీణ్ గ్రామ వైద్యాధికారి కార్తిక్, కార్యదర్శి వెంకటరమణారెడ్డి పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆశా వర్కర్స్ ,అంగన్వాడి, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కలిసి ర్యాలీ నిర్వహించారు. నాలుగు కూడళ్ళ వద్ద విద్యార్థులచే నృత్య నాటికలు నిర్వహించారు. తదనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎస్సెస్సీ తెలుగు మీడియంలో మండల టాపర్ కుమారి చట్ల రుషిక, పాఠశాల ద్వితీయ స్థానం సాధించిన కుందేళ్ళ మల్లికార్జున్ లను సర్పంచ్ సన్మానించారు. పాఠశాల పూర్వ విద్యార్థి కొంకటి మౌనిక, కొంకటి శ్రీకాంత్‌లు 77వేల150 రూపాయల విలువైన ఏడు సీలింగ్ ఫ్యాన్లు, కంప్యూటర్, రెండు బీరువాలు, ఐదు నల్లబల్లలను



ఈ సందర్భంగా పాఠశాలకు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భారతి ,జోత్స్న ,గోవర్ధన్, శంకరమ్మ, శంకర్, ప్రతిమ, శ్రీనివాస్, ఐలయ్య, జనప్రియ, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.